నినాదం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం 2
అక్టోబర్ 2024
తెలంగాణ ప్రాంతీయం
పేజీలు : 08

పోషక పునరావాస కేంద్ర పనుల ఏర్పాట్ల పరిశీలన

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబి**

లవనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (నినాదం న్యూస్) : ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలతో పూర్తి అయిన పోషక పునరావాస కేంద్రం పనులను జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు అనంతరం జిల్లాలోని స్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రిలో అత్యవసర శస్త్ర చికిత్సల తో పాటు వైద్య విద్యార్థుల శిక్షణకు ఉపయోగ పడేవిధంగా అత్యాధునిక పరికరాలతో ఆధునిక శస్త్ర చికిత్స గదిని ఏర్పాటు చేయాలి ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నర్సింగాయ పల్లి వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు, వైద్య సిబ్బందితో పోషక పునరావాస కేంద్రం (ఎన్ ఆర్ సి) ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎత్తుకు తగ్గ బరువు, వయసుకి తగ్గ ఎదుగుదల లేని పిల్లలకు ఉచిత వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. 5 పడకల వసతితో అన్ని మౌలిక వసతులతో ఏర్పాటుచేసిన ఎన్.ఆర్.సి కేంద్రంలో చిన్న పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం, రక్త హీనత వంటి రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలను ఎన్.ఆర్.సి సెంటరులో చేర్చి పిల్లలకు ఉచితంగా పౌష్టికాహారం, నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు పొందాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రితో పాటు నర్సింగాయ పల్లి వద్ద గల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలో అవుట్ పేషంట్ విభాగం, లేబర్ వార్డు, పురుషుల వైద్య వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్యుల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. అన్ని వసతులతో శస్త్ర చికిత్స ఆపరేషన్ థియేటర్ ను సిద్ధం చేయాలని అత్యవసర సేవల కొరకు ఆసుపత్రికి వచ్చే రోగులకు శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు వైద్య కళాశాల విద్యార్థుల శిక్షణకు ఉపయోగపడే విధంగా రూపొందించాలని సూచించారు. అదేవిధంగా ట్రామ కేర్ యూనిట్ సైతం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతు, మార్పు చేర్పులు పనులు త్వరగా పూర్తి చేయాలని టి.ఎస్.యం. ఐ.డి సి. సహాయ ఇంజనీరు శివ ను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, చిన్న పిల్లల వైద్యులు డా. చంద్రమోహన్, ఎ. ఈ. శివ, వైద్య సిబ్బంది తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

దసరాకి ఊరెళ్తున్నారా.. జరభద్రం

- **జిల్లా ఎస్పీ**
  డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్

మెదక్ ప్రతినిధి అక్టోబర్ 1(నినాదం న్యూస్) : మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది తమ సొంత గ్రామాలకు కానీ ఇతర గ్రామాలకు గాని పట్టణాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు ప్రజలకు సూచించారు. దసరా పండుగ దృష్యా చోరీల నియంత్రణకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ సంధర్భంగా జిల్లా ఎస్పి గారు ప్రజలకు పలు సూచనలు చేశారు.

– ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదాఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.

– ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.

– విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.

– ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.

– బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.

– గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.

– విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.

– ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.

– ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకొని, వాచ్ మెన్ లేదా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.

– సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సిసి కెమెరాలను ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ

– మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది.

– ప్రజలు ఇండ్లలోనుండి బయలు దేరెముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం, షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రతలు పాటించాలి.

– ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధి లోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి.

– అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి. అలాగే వాహన ప్రయాణాలు చేస్తారు కాబట్టి జాగ్రతలు పాటించాలని మరియు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రతగా వాహనాలను నడుపుతూ ప్రశాంతంగా, క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరుకొని సంతోష కరంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పి గారు తెలిపినారు. ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చు అని సంతోష కరమైన పండుగ ను ముందస్తూ జాగ్రతలతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పి తెలిపినారు.

కేటీఆర్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- దాడులతో ఉద్యమాన్ని ఆపలేరు
- బీఆర్ఎస్ నాయకులపై ఇంకొకసారి దాడి చేస్తే ప్రతిదాడి తప్పదు
- చల్ల హరిశంకర్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

స్వరూపరాణి - హరిశంకర్
డిప్యూటీ మేయర్, నగరపాలక సంస్థ, కరీంనగర్

కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం న్యూస్) : రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలో వచ్చి ప్రజా పాలనను గాలికి వదిలేసిదాడులకురౌడీరాజ్యంగాబ బుల్డోజర్ రాజ్యంగాపనిచేస్తుందని ముందుగా మీ మంత్రుల ఫామ్ హౌస్‌లనుముందుకూలగొట్టు ప్రజలకు అండగా మద్దతుగా నిలబడడాన్ని నువ్వు ఆపలేవని మీ తాటాకు చప్పుళ్ళకి భయపడే వారు బిఆర్ఎస్ పార్టీలో ఎవరు లేరు.మీ తాట తియ్యడానికి ప్రజలు సిద్ధమైతా ఉన్నారు.నీ పిల్లి కూతలకి భయపడేవాళ్ళు ఎవ్వరూ లేరిక్కడ ఉద్యమాల పిడికిలి ఇది గుర్తు పెట్టుకో అని హెచ్చరించారు.బడుగు బలహీనుల గొంతులను నీ బుల్డోజర్లు తొక్కి పెట్టలేవు నీ గుండ రాజ్యాన్ని నియంతృత్వ పాలనను సవాలు చేసే తెలంగాణ ప్రజల శక్తిని నీ గుండాలు ఆపలేరు నీ గుండాలు కేటీఆర్ వాహనంపై చేసిన దాడి తో మాకు మరింత శక్తిని ఇస్తుంది ఇట్లాంటివి మమ్మల్ని ఆపలేవు ఒక శాఖ పర్మిషన్ ఇస్తే మరొక శాఖ ఇళ్లను కూలగొడు తుందాపేదోళ్లను చావకొట్టి ఏం సాధిస్తావ్ ఈ ప్రభుత్వంలో కుడి చేయి ఏం చేస్తుందో ఎడమ చేతికి తెలుస్తలేదువీళ్లు ప్రభుత్వాన్ని నడుపుతున్నారో%ొ% సర్కస్ నడుపుతున్నారో తెలుస్తలేదు,ఒక శాఖ పర్మిషన్ ఇస్తే మరొక శాఖ ఇళ్లను కూలగొడుతుందా పర్మిషన్ ఇచ్చి తర్వాత ఇళ్లు కూలగొడితే దానికి బాధ్యుడు ఎవడు ఒక చిన్న పాప, ఒక గర్భిణీ మహిళ ఇళ్లు కూలగొట్టదని బతిమాలినా కనికరం చూపలేదునీ ప్రభుత్వం చేసిన తప్పుకు ఎవరు బాధ్యులు నీ అన్న ఇళ్లు ముట్టనివ్వవు బడుగుల బతుకులు మాత్రం చిద్రం కావాలిమీ అన్నకు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేంత సమయం. పేదలను మాత్రం బుల్డోజర్లతో తొక్కేస్తావా హైదరాబాద్‌లో ప్రజలు ఓట్లేయలేదని వాళ్లపై పగ తీర్చుకుంటమంటే ఊరుకోం బాధితులకు ముందు నష్టపరిహారం కోసం నిధులు కేటాయించి పునరావాసం కల్పించు నీ భాషలో చెప్పాలంటే చేతనైతే పర్మిషన్ ఇచ్చిన వాళ్లమీద చర్యలు తీసుకో మీ మంత్రుల ఫామ్ హౌస్‌లను ముందు కూలగొట్టు,పేదోళ్లను చావకొట్టి ఏం సాధిస్తావ్ ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పై దాడి చేసిన దుండగులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే తగిన గుణపాఠం చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు ఇలాంటి దాడిని తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు పోలీసులు ప్రజల పక్షాన పని చేయాలని ఇలాంటి దాడులు చేస్తున్న వారిపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తల్లిదండ్రులకు మించిన దైవం లేదు

- **నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్**

VISION - OLD AGE HOME
NARSAPUR - REG NO : 1113/98
INTERNATIONAL DAY OF OLDER PERSONS
VISION IPOP NARSAPUR
INTERNATIONAL DAY OF OLDER PERSONS

మెదక్ ప్రతినిధి అక్టోబర్ 1(నినాదం న్యూస్) : ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని విజన్ ఓల్డ్ ఏజ్ హెూం వారి ఆహ్వానం మేరకు, సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు సన్మానం చేయు కార్యక్రమమునకు అతిథిగా వెళ్లిన లిమున్సిపల్ చైర్మన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ గారులి, సంస్థలో ఆశ్రయం పొందుతున్న వయోవృద్ధులను పరామర్శించి, వారిని సాదరంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతము విజన్ ఓల్డ్ హెూం అద్దె భవనం యందు కొనసాగుతున్నందున, సేవ పరమవధికగా నిర్వహింపబడుతున్న ఇట్టి సంస్థకు, స్థిర నివాసము కొరకు ప్రభుత్వ స్థలము కేటాయించుటకు స్థానిక తహసిల్దార్ గారికి విన్నవించనైనది. ఇట్టి కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీడీవో శ్రీమతి సుమలత గారు, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ గారు, మున్సిపల్ కమీషనర్ పి. రామకృష్ణారావు గారు, మున్సిపల్ మేనేజర్ శ్రీ. మధుసూదన్ గారు మరియు స్థానిక వార్డ్ కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్ గారు, పంబల్ల రామ్ చందర్ గారు, వార్డు అధికారులు, పట్టణ ప్రముఖులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు సంస్కృతి సంప్రదాయలను గౌరవిస్తూ

ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

- **సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి**
- **చేవెళ్ల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు**
- **సంప్రదాయ దుస్తులతో అలరించిన విద్యార్థులు**

TELANGANA MODEL SCHOOL & GOVT JR COLLEGE - CHEVELLA
WELCOME TO

చేవెళ్ల అక్టోబర్ 01 (నినాదం న్యూస్): విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, జీవిత లక్ష్యాలను ఉంచుకొని భవిష్యత్తులో ఉత్తమ లక్ష్యాలను సాధించాలని చేవెళ్ల సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే, బతుకమ్మ సెలబ్రేషన్ ఎంతో అట్టహాసంగా సాగింది. విద్యార్థులంతా ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల నూతన సబ్ ఇన్ స్పెక్టర్ సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లడుతూ ఇలాంటి పార్టీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని అలాగే మంచిగా చదువుకొని మంచి ఫలితాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులతో అన్నారు. అదే విధంగా మార్చ్ నెలలో జరిగిన ఇంటర్ ఫలితాలలో కళాశాల మరియు మండల స్థాయి టాపర్స్ కి సన్మానం కూడా చేయడం జరిగింది.మొదటి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ర్యాంప్ వాక్, సాంప్రదాయ, ఫ్యూజన్ మరియు ఆధునిక నృత్యాలు, ఉత్కంఠభరితమైన ప్రదర్శనలు మరియు అద్భుతమైన అలంకరణ వంటి అనేక ఉత్తేజకరమైన వినోద కార్యక్రమాలు చేయడం జరిగింది. ఫ్రెషర్స్‌డే అనంతరం సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ సెలబ్రేషన్ కూడా చేయడం జరిగింది. విద్యార్థులు చేసిన బతుకమ్మలకు మొదటి మరియు ద్వితీయ,తృతీయ బహుమతులు కుడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిన్నపురెడ్డి, ఉపాధ్యాయులు వినోద్ కుమార్ మహేశ్వర్ బాబు ఆంజనేయులు జయశ్రీ ఆచార్య స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టభద్రుడికి బాసటగా నిలిచేందుకే రాజకీయాల్లోకి

- **నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతా**
- **వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా**
- **గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**

కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు కరీంనగర్ , అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రైవేటు ప్రభుత్వ కళాశాల బృందంతో సమావేశం నిర్వహించి తనకు మద్దతు పలకాలని కోరారు అనంతరం మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం 1లక్ష 97 వేలు మాత్రమే ఓటును నమోదు చేసుకున్నారని కేవలం 1లక్ష 7 వేలు మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని తెలిపారు. ఈసారి ఎక్కువ మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా పర్యటిస్తూ ఓటు నమోదు పై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గజ్వేల్ పట్టణంలో డాక్టర్స్ ని అడ్వకేట్స్ ని ఉద్యోగులను నిరుద్యోగులను పట్టబద్ధులను సుమారు 2000 మందిని కలిసి ఓటు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు.

వరి పంటపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- **ప్రస్తుత సమయంలో వరి సాగులో రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు**

కొల్చారం అక్టోబర్ 1 (నినాదం న్యూస్) : వాతావరణంలో మార్పుల కారణంగా ప్రస్తుతం వరిలో పురుగులు మరియు తెగుళ్ల వ్యాప్తి అధికమైంది. రైతులు ఇష్టానుసారంగా మందులు పిచికారీ చేయకుండా సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపడితే మంచి ఫలితాలు సాధించవచ్చు.

ఆకు ఎండు తెగులు): సన్న గింజ వరి రకాల్లో ఆకు ఎండు తెగులు కనిపిస్తోంది. ఆకుల చివర పసుపు రంగు మచ్చలు అంచుల నుంచి కిందికి వ్యాపిస్తాయి. పసుపు రంగు చారలు, ఆకు ఒక వైపు లేదా రెండు వైపులా కనిపిస్తాయి. ఈ తెగులు తీవ్రంగా ఉన్నపుడు ఆకులు ఎండి గడ్డిలా కనిపిస్తాయి. అధిక గాలి వేగం, చిరు జల్లులు, 22-26 డిగ్రీల ఉష్ణోగ్రత కారణంగా వరి నాట్లు ఒత్తుగా వేసిన పొలాల్లో తెగుళ్ల వ్యాప్తి అధికంగా ఉంటుంది. లినివారణ చర్యలులి: ఈ తెగులును పూర్తిగా నివారించే మందులు లేవు. అయితే తొలి దశలో కాపర్‌హైడ్రాక్సైడ్ 400గ్రా. ఎకరానికి, లేదా సైప్టోమైసిన్ సల్ఫేట్, టిట్రాసైక్లిన్ హైడ్రాక్లోరైడ్ 9:1ను 40గ్రా. ఎకరానికి పిచికారి చేయాలి.

(దోమ పోటు): దోమ ఉధృతి ఉంటే పంట దిగుబడులు తగ్గిపోతాయి. కంకిలోని గింజలు తాలుగా మారడం, గింజ నాణ్యత కోల్పోవడంతోపాటు గింజల్లో నూక శాతం ఎక్కువవుతుంది. నత్రజని ఎరువులు అధికంగా వాడటం, అనవసరంగా రసాయనిక మందులు పిచికారీ చేయడం, బెట్టవాతావరణం, అధిక ఉష్ణోగ్రతల కారణంగా దోమ ఉధృతమవుతుంది.వరి దుబ్బుల మొదళ్ల దగ్గర ఆకులు ఎండి గడ్డిలాగ కనిపిస్తాయి. సాధారణంగా ఈ దోమ ఉధృతి వానాకాలంలో అక్టోబరు, నవంబరులో ఎక్కువగా కనిపిస్తుంది. దోమ వ్యాప్తి అధికంగా ఉంటే పైరు సుడులు సుడులుగా ఎండిపోతుంది.

నివారణ చర్యలు: తొలి దశలో దోమ నివారణకు ఎసిఫేట్76 ఎస్‌పి 300గ్రా. ఎకరానికి, లేదా బ్యూప్రొఫెజిన్ 320మి.లీ ఎకరాకు, లేదా పైమెట్రాజైన్ 50 డబ్ల్యూజీ 100గ్రా. ఎకరానికి పిచికారి చేయాలి.

(ఆకుచుట్టు పురుగు): వాతావరణంలో అధిక తేమ, నత్రజని ఎరువుల వాడ కం వల్ల ఈ పురుగు ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ పురుగు పొటాకు దశలో ఎక్కువగా నష్టాన్ని కలుగజేస్తుంది. వానాకాలంలో ఈ పురుగు ఉధృతి అధికంగా ఉంటుంది. లార్వాకు ఆకులను పొడవుగా గొట్టంలా మలచి ఆకుముడతలోఉండి పత్రహరితాన్ని గీరి తింటాయి. ఆకులను గీరి తినడం వల్ల తెల్లటి చారలు ఏర్పడతాయి. దూరం నుంచి ఆకులు తెల్లబడి కనిపిస్తాయి.

నివారణ చర్యలు: కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400గ్రా. ఎకరానికి లేదా ఫ్లూబెండియమైడ్ 20డబ్ల్యు డీజీ 50గ్రా. ఎకరానికి, లేదా ఫ్లూబెండియమైడ్ 39.35 ఎస్.సి, 20మి.లీ ఎకరాకు పిచికారి చేయాలి.

లికాండం తొలుచు పురుగు (మొగిపురుగు): పూత దశలో ఆశించినప్పుడు గొలుసు గింజలు మొత్తం తాలుగా మారి గొలుసు ఎండిపోయి తెల్లకంకిలా మారుతుంది. చనిపోయిన మొగి, తెల్లకంకి లాగినపుడు తేలికగా ఊడి వస్తాయి.

నివారణ చర్యలు: చిరు పొట్టదశలో ఎకరానికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్4జీ గుళికలు 8 కిలోలు, లేదా కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 10 కిలోలు వేయాలి. పురుగు నివారణకు కార్టాప్ హైక్లోరైడ్ 400గ్రా. ఎకరానికి. లేదా క్లోరాన్‌ట్రనిలిప్రోల్ 60 మి.లీ ఎకరానికి పిచికారీ చేయాలి.

సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మె

- **డాక్టర్‌కు సమ్మె పత్రం అందజేసిన ఆశావర్కర్‌లు**
- **శ్రమదోపిడికి గురవుతున్నామంటూ ఆవేదన**

కోహెడ, అక్టోబర్ 01 (నినాదం న్యూస్): కోహెడ ఆశా వర్కర్‌ల సమస్యలను పరిష్కరించేంతవరకు శాంతియుత సమ్మె చెసేందుకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండల ఆశా కార్యక్తల ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొంటున్నట్లు సోమవారం డాక్టర్ నిమ్రాతరుణమ్‌కు ఆశా కార్యకర్తలు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరవై ఏళ్లుగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. అయినప్పటికి శ్రమదోపిడికి గురవుతున్నామే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశావర్కర్‌లకు పారితోషికం రద్దు చేసి ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఎక్స్‌గ్రేషియా, హెల్త్‌కార్డ్సు, ప్రమోషన్‌లు లాంటి సదుపాయాలని కల్పించాలని కోరారు. అలాగే ఎల్‌సీడీసీ, పల్స్‌పోలియో, కంటి వెలుగు లాంటి సర్వేల పెండిరగ్ డబ్బులను ఇప్పించాలని కోరారు. పల్లె దావఖానా తాళం తీసి, ఆశా కార్యకర్తలతో ఊడ్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కొత్తగా వచ్చిన జాబ్ చార్టును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆశావర్కర్‌ల సమస్యలను పరిష్కరించేందుకు శాంతియుత సమ్మెలో పాల్గోంటున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు దబ్బెడ రజిత, రాజమణి, సుజాత, అశ్విని, మమత, విజయ, సునీత, అంజలి, శ్కెలజ, అనిత, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం

కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించిన ఆశా కార్యకర్తలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది. ఎన్నో ఎండ్లుగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు సూచనలిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తున్నామన్నారు. ప్రభుత్వం ఫిక్స్‌డ్ వేతనాన్ని ఏర్పాటు చేయాలి.

%-% దబ్బెడ రజిత (మండల అధ్యక్షురాలు)

ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి. రాత్రి పగలు తేడా లేకుండా గర్భిణీలకు చికిత్స నిమిత్తం వెళ్తున్నామని ఏద్కెనా జరగరాని ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ఫిక్స్‌డ్ వేతనాన్ని ఇప్పించాలి.

- రాజమణి (ఆశా కార్యకర్త)

ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలను గుర్తించాలి. అన్ని సర్వేలలో పాల్గొంటూ పలు సమస్యలను ఎదుర్కోంటున్నాము. పని చెసేందుకు సిద్దంగా ఉన్నప్పటికి చేసిన పనికి తగిన వేతనాలు రావడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైన గుర్తించాలని కోరుకుంటున్నాము.

కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

భీమదేవరపల్లి అక్టోబర్ 1 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా కేంద్రంలో అక్టోబర్ 5న జరగబోయే బి ఎన్ ఆర్ కే ఎస్ హనుమకొండ జిల్లా 6వ మహాసభను విజయవంతం చేయాలని భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు టప్పకాన రాజబాబు తెలిపారు.మడికొండ దగ్గరలోని భారత్ పెట్రోల్ పంప్ పక్కన గల కరిష్మా గార్డెన్ లో జరగనున్న ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న , ఇతర కార్మిక నాయకులు వస్తున్నట్టు తెలిపారు. మంగళవారం రోజు రాంనగర్ గ్రామంలోని గ్రామపంచాయతీ దగ్గర మంగళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పార్నంది సంపత్, ఇతర నాయకులతో కలిసి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులు అనేక పోరాటాలు చేసి 1996 చట్టాన్ని సాధించుకున్న కార్మికుల కు అనుకున్నట్టు అభివృద్ధి,సంక్షేమం జరగడంలేదని అన్నారు. ప్రభుత్వం హడావుడిగా టెండర్లను పిలిచి వెల్ఫేర్ బోర్డు నిధులను ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టె ఆలోచనలు విరమించుకోవాలని, వెల్ఫేర్ బోర్డు ద్వారానే నిధులను కార్మికులకు అందించే విధానం తీసుకురావాలని అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు కు ఒక కార్మికుడిని చైర్మన్గా నియమించాలని, ప్రతి కార్మికుడికి జీవిత కాల లేబర్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్నంది సంపత్, శ్రీనివాస్,మల్లయ్య, ఆంజనేయులు, కనకం నరేష్, మడక ఐలయ్య, పార్నంది ప్రభాకర్, నూనె మొగిలి, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌ల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై రౌడీషీట్ ఓపెన్

- అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన శిక్ష అమలు చేస్తాం
- పట్టణ సీఐ వర గంటి రవి
- వివాదాలకు కేంద్రబిందువుగా మారుతున్న విలాసాగర్
- ఒకప్పుడు వివాదరహిత గ్రామంగా విలాసాగర్
- నేడు రక్త చరిత్ర సృష్టిస్తున్న గ్రామంగా విలాసాగర్

జమ్మికుంట, అక్టోబర్ 1 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి వెంకటేష్‌ఏతిరుపతి పై జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరిగిందని పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి వెంకటేష్ పై గతంలో వివిధ కారణాలవల్ల ఏడు కేసులు నమోదు అయ్యాయని అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేయాల్సి వచ్చిందని సిఐ తెలిపారు. గత మూడు రోజుల క్రితం అక్రమంగా ట్రాక్టర్ ద్వారా ఇసుక రవాణా చేస్తున్న వెంకటేష్ ను కొత్తపల్లి మున్సిపల్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అడ్డుకొని ఇసుకకు సంబంధించిన ఆధారాలు చూపెట్టమని అడగగా పోలీస్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి నందుకు అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. కేసు నమోదైన విషయం తెలుసుకున్న వెంకటేష్ మంగళవారం జమ్మికుంట పోలీసులపై దురుసుగా ప్రవర్తించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీషీట్ ఓపెన్ చేసినట్లు సిఐ తెలిపారు. ఇకపై అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల విధులను ఆటంక పరిచి అడ్డుకుంటే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

నాడు ప్రశాంతతకు మారుపేరు విలాసాగర్..
నేడు రక్త చరిత్రను తలపిస్తున్న గ్రామంగా పేరు

జమ్మికుంట మండలంలో మానేరు పరివాహక ప్రాంతంలో చివరి గ్రామంగా ఉన్న విలాసాగర్ ఒకప్పుడు మంచికి మానవత్వానికి మారుపేరుగా నిలిచింది. కొన్ని సంవత్సరాల పాటు కనీసం గ్రామం నుండి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసిన సందర్భాలు కూడా లేవు. నాడు అప్పుడు ఉన్న పెద్ద మనుషులు మంచితనంతో ఇది తప్పు ఇది ఒప్పు అని చెబితే అందరు ఒకే తాటిపై నిలబడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు. కానీ మారుతున్న కాలంతో పాటు మనుషుల్లో కూడా మార్పు మొదలైంది. ముఖ్యంగా మానేరు పరివాహక ప్రాంతం కావడంతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ యువత పూర్తిగా చెడు వ్యసనాలకు బానిసలుగా తయారయ్యారు. తల్లిదండ్రులంటే గౌరవం లేదు పోలీసులంటే భయం లేదు చదువు సంధ్యలు లేవు మంచి చెబితే తిరగబడడం అప్పులు ఇచ్చి అడిగితే బెదిరింపులకు పాల్పడడం గ్రామంలో ఇప్పుడు పరిపాటిగా మారింది. గ్రామంలో జరుగుతున్న పరిణామాల పట్ల గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి సమస్యలు పెద్దవిగా చేసుకొని ప్రతిరోజు పోలీస్ స్టేషన్లో విలాసాగర్ నుండి ఫిర్యాదు రావడం ఇప్పుడు పరిపాటిగా మారింది. నాడు పచ్చని పొలాలతో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న విలాసాగర్ నేడు రాయలసీమ ఫ్యాక్ష నిజాన్ని తలపించే విధంగా గ్రామం తయారు కావడం దురదృష్టకరం. ఇప్పటికైనా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామానికి మంచి పేరు తేవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

కోర్టు ఆవరణంలో స్వచ్ఛతా హి సేవ

చేవెళ్ల అక్టోబర్ 01 (నినాదం న్యూస్): ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేవెళ్ల సివిల్ కోర్టు సీనియర్ జడ్జి దశరథ రామయ్య జూనియర్ జడ్జి కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం చేవెళ్ల కోర్టు ఆవరణంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అది ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, స్వచ్ఛమైన పరిశుభ్రమైన వాతావరనాని సృష్టించవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

నర్సాపూర్ చైర్మన్ ఆధ్వర్యంలో కోమటికుంట ప్రక్షాళన

- నర్సాపూర్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్

మెదక్ ప్రతినిధి అక్టోబర్ 1 (నినాదం న్యూస్) : పురపాలక సంఘం నర్సాపూర్ చైర్మన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ పట్టణంలోని తూప్రాన్ రోడ్డు ప్రక్కనగల కోమటికుంట పరిశీలించి, కుంట పరిసరాలలో చెత్త పేరుకుపోయి, పూర్తి అపరిశుభ్రంగా మారినందున, వెంటనే అట్టి చెత్తను తొలగించుటకు మున్సిపల్ సిబ్బందిని ఆదేశించగా,యుద్ధ ప్రాతిపదికన సిబ్బంది జెసిబి సహాయంతో కుంట పరిసరాలలో గల వ్యర్థాలను తొలగించడం జరిగింది. మరియు చుట్టుపక్కల ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా, పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న స్వచ్ఛ వాహనముల యందు చెత్తను వేయుటకు మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ నర్సాపూర్ గా మన పట్టణాన్ని మార్చేందుకు కాలనీవాసులు మరియు పట్టణ ప్రజలు సహకరించాలని చైర్మన్ గారు విజ్ఞప్తి చేయడమైనది. మరియు పట్టణ పరిధిలోని డంప్ యార్డు డిఆర్సిసి షెడ్ వద్ద పేరుకుపోయిన చెత్తను డోజర్ సహాయంతో తరలించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సల్ల మురళీమోహన్, వార్డు అధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

దళిత నాయకులపై కబ్జాదారుల దాడి

- బాలానగర్ పీఎస్‌లో ఫిర్యాదు

కూకట్ పల్లి, అక్టోబర్ 1 (నినాదం) : బాలానగర్ మండల పరిధి ఇందిరానగర్ బస్తీలో కబ్జాలను పరిశీలించేందుకు వెళ్లిన దళిత నాయకులపై కబ్జాదారులు దాడికి పాల్పడ్డారు. ఇక్కడి దళితుల స్మశాన వాటికను కొంతమంది తొలగించి ఆక్రమణకు పాల్పడ్డారు స్థానికులు గత కొంతకాలంగా అధికారులతో పాటు వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నాయకులను కలిసి పరిస్థితిని తెలియజేస్తున్నారు. ఇదే విషయమై పరిశీలించేందుకు మంగళవారం మాదిగ దండోరా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ మాదిగ, నాయకులు సంజీవరావు, మోజెస్, యాదగిరి లతోపాటు స్థానిక యువకులు వెళ్లారు. విషయం తెలుసుకున్న కబ్జాదారులు మధు గౌడ్, దేవయ్య, అజీజ్, అంజాద్ లు మరి కొంతమందితో కలిసి దాడికి పాల్పడినట్లు సదర నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాదిగ మాట్లాడుతూ సర్వే నంబర్ 252 ఐడిపిఎల్ కు చెందిన భూమి అన్నారు. ఇక్కడ 24 ఎకరాలపై స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కన్ను పడిందని విమర్శించారు. దీంతో ఇది ముస్లింలకు చెందిన ఆస్తిగా పేర్కొంటూ సమాధులను, కొంతమంది ఇళ్లను తొలగించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, లోపల ప్లాట్లు చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. దొంగ రిజిస్ట్రేషన్లు కూడా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. 252 సర్వే నంబర్ ముస్లింలది అయితే ఇందిరానగర్ బస్తీ కూడా అదే సర్వే నెంబర్ లో ఉందని, సగం మాత్రమే ముస్లింలది ఎలా అవుతుందని ప్రశ్నించారు. 10 లక్షల ఒక ప్లాట్ చొప్పున విక్రయిస్తున్నారని తెలిపారు. భూ అక్రమణకు పాల్పడడంతో పాటు, పరిశీలించేందుకు వెళ్లిన తమపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసులు, మీడియా సమక్షంలోనే ఈ దాడి చేయడం అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అరాచకం మితిమీరి పోయిందన్నారు. తప్పకుండా 24 ఎకరాల భూమిని కాపాడే వరకు తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఏందిరా నగర్ లో నివసిస్తున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని అన్నారు. దాడి విషయమై బాలానగర్ పోలీస స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తీవ్రమైన ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబురాలు

కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం న్యూస్) : స్థానిక కరీంనగర్ లోని పారమిత విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటా పోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు బతుకమ్మలను పేర్చే విధానం, బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు వారి తల్లులు మరియు ఉపాధ్యాయినులు, కోలటాలతో, నృత్యాలతో పాటలతో పలువురిని అలరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద రావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్, ప్రాచీ, వియుయం. ప్రసాద్, రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవితాప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌కు మెట్రో సేవలను విస్తరించాలి

- మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డికి వినతి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్)
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరానికి మణిహారంగా, మహానగర ప్రజలకు తన సేవలను అందిస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) ఫేజ్ -2 లో కుత్బుల్లాపూర్‌కు మెట్రో సేవలను విస్తరించాలని కోరుతూ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బేగంపేట్ లోని హైదరాబాద్ మెట్రో రైల్ భవన్‌లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ఎంతోమంది ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చుతూ దేశంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైల్ సంస్థగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైల్ ను విస్తరించాలని భావిస్తున్న ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మెట్రో రైల్ ఫేజ్ -2 విస్తరణలో కుత్బుల్లాపూర్ ప్రాంతాన్ని ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. భాగ్యనగరానికి ఉత్తర దిక్కున అతివేగంగా అభివృద్ధి చెందుతున్న కుత్బుల్లాపూర్ ప్రాంతం నుంచి లక్షలాదిమంది ఉద్యోగులు నగరంలోని వివిధ ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కుత్బుల్లాపూర్- సుచిత్ర - కొంపల్లి ప్రాంతాలతో పాటు ఐడీపీఎల్ - చింతల్ - షాపూర్ నగర్ - జీడిమెట్ల, సూరారం, దుండిగల్ ప్రాంతాల నుంచి నిత్యం లక్షలాదిమంది ప్రయాణిస్తుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణలో భాగంగా రూట్ -1) గండి మైసమ్మ నుంచి సూరారం - జీడిమెట్ల - షాపూర్ నగర్ - చింతల్ - బాలానగర్ చౌరస్తా మీదుగా భరత్ నగర్ మెట్రో స్టేషన్ వరకు, అదేవిధంగా రూట్ -2) మేడ్చల్ నుంచి కొంపల్లి - సుచిత్ర - బోయిన్ పల్లి - మీదుగా సికింద్రాబాద్ కు మెట్రో రైల్ ను ఏర్పాటు చేస్తూ నూతన మెట్రో లైన్ లను ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే ఇచ్చిన వినతి పత్రంలో వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణలో భాగంగా కుత్బుల్లాపూర్ కు మెట్రో రైల్ విస్తరణ ను చేపట్టి ప్రజలు సుదూర ప్రాంతాలకు వేగంగా చేరుకునేలా చూడాలని వినతి పత్రంలో కోరారు. మెట్రో ఎండీ ని కలిసి వారిలో ఎమ్మెల్యే తో పాటు దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానం చేయండి జీవితాలను అందించండి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్)
ప్రమాదాల బారినపడి అకస్మాత్తుగా మృతి చెందిన వారి అవయవాలను వారి కుటుంబ సభ్యులు ఉదారతతో సామాజిక సేవా దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని మరికొంతమందికి జీవితాలను అందించుటకు మృతుల అవయవాలను దానం చేయాలని అమ్మ ఐ అండ్ అవయవ దాతల ప్రమోటర్ తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ భాగ్యరాధి డిగ్రీ కళాశాలలో అమ్మ ఐ అండ్ అవయవ దాతల ప్రమోటర్స్ ప్రధాన సలహాదారు పి సుబ్బరాజు అవయవ దానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితులలో ప్రమాదాలలో గాయపడిన వారికి వారి ప్రాణాలు రక్షించుటకు కావలసిన రక్తం అందించుటకు ముందుకు రావాలని యువతకు సూచించారు. మనిషి మరణానంతరం వారి పూర్తి అవయవాలను అవసరమైన వారికి కండ్లు, గుండె కిడ్నీలు లివర్ వంటి ముఖ్యమైన అవయవాలతో పాటు వైద్య కోర్సు చదువుతున్న విద్యార్థుల అవగాహన కోసం తమ పూర్తి శరీర భాగాలను వైద్య కళాశాలలకు అందజేయుటకు సుముఖత చూపుతూ హామీ పత్రాలు రాసి ఇచ్చుకోవాలని సూచించారు. వారి మరణానంతరం కుటుంబ సభ్యులు సేవా దృక్పథంతో మృతి చెందిన వ్యక్తి శరీర అవయవాలు దానం చేయుటకు ముందుకు రావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం వేంకట రెడ్డి, మా సంస్థ ప్రధాన సలహాదారు పి. సుబ్బ రాజు, రావుల వర ప్రసాద్ (జెవివి) గంజి ఈశ్వరలింగం లు శరీర అవయవ దానాలపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చారు. అవయవ దానం చేయడం వలన కలిగే సామాజిక బాధ్యతను, ప్రాముఖ్యతను వివరించారు.

పేదలకు పునరావసం కల్పించాకే మూసి ప్రక్షాళన చేపట్టాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాలమల్లేష్

You have nothing to lose but your chains!

అల్వాల్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్)
పేదలకు పునరావాసం కల్పించాకే మూసి ప్రక్షాళన చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాలమల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవార హిమాయత్ నగర్ లో కలకొండ కాంతయ్య అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరార్ల సమావేశంలో ఎన్. బాల మల్లేష్ పాల్గొని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగము కొనసాగిస్తూ హైదరాబాదులో చెరువులు, కుంటలు, నాలల ఆక్రమణలు తొలగించాల్సిందే కానీ పేదలకు పునరావాసం కల్పించాకే మూసి ప్రక్షాళన చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పేదలకు పునరావసం కల్పించకుండా పేదల ఇండ్లు కూల్చవద్దని అని ప్రభుత్వానికి సూచించారు. హైదరాబాదులో హైడ్రా చెరువులు, నాలాలపై కమర్షియల్ కట్టడాలను తొలగించాలి కానీ పేదల ఇండ్లను పునరావసం కల్పించకుండా కూల్చివేయడం అన్యాయమని అన్నారు.

హైడ్రా పెద్దలు బడా బాబుల జోలికి పోకుండా పేదలపై ప్రతాపం చూపడం అన్యాయం అని పేర్కొన్నారు. శంషాబాద్‌లో అక్టోబర్ 29, 30 తేదీలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం మేడ్చల్ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాలమల్లేష్ తెలిపారు. అలాగే డిసెంబర్ 8వ తేదీన సంగారెడ్డిలో వ్యవసాయ మహిళా కూలీల రాష్ట్ర సదస్సు నిర్వహించాలని, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు 2025 ఏప్రిల్ చివరి వారంలో జరపాలని సమావేశం తీర్మానించింది.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ

- బురద మయం

- పట్టించుకోని అధికారులు

కోదాడ(అనంతగిరి), అక్టోబర్ 1 (నినాదం న్యూస్)
అనంతగిరి మండలం గొండ్రియల గ్రామంలోని ఎనిమిదో వార్డులో గల డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారింది. బురదతో నిండి దుర్వాసన వెదజల్లుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని వార్డు ప్రజల ఆరోపిస్తున్నారు. గత రెండు నెలలుగా డ్రైనేజీ పూడిక తీయకపోవడంతో బురద పేరుకుపోయిందని వారు ఆరోపించారు. గ్రామంలోని బస్టాండ్ నుండి కొత్తగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డు వరకు డ్రైనేజీ ఇలాగే ఉందని తక్షణమే అధికారులు స్పందించి డ్రైనేజీ పూడిక తీయాలని కోరారు.

అసలైన వరద బాధితులకు న్యాయం జరగలే..

- వరద సహాయం అందక ఆర్థిక ఇబ్బందుల తక్షణమే వరద సహాయం ప్రకటించాలి

కోదాడ (అనంతగిరి), అక్టోబర్ 1 (నినాదం న్యూస్):
ఇటీవల కురిసిన వర్షాల వల్ల పాలేరు వాగు ఉధృతి కారణంగా అనంతగిరి మండలం, గొండ్రియల, గ్రామంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయానని, ప్రభుత్వం గ్రామంలో సర్వే నిర్వహించినప్పటికీ అసలైన వరద బాధితులకు సహాయం అందలేదని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తూ స్థానిక ఎమ్మార్వో హిమబిందుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... ప్రభుత్వం పరంగా రావలసిన సహాయాన్ని ప్రకటించిన కానీ అసలు బాధితులకు సహాయం అందలేదని ఏటువంటి నష్టం లేని బాధిత కుటుంబాలకు పరిహారం అందిందని వారి ఆరోపించారు. వరద ఉధృతి కారణంగా ఆస్తి నష్టం జంతు నష్టం జరిగి, ఎంతో కోల్పోయామని విద్యుత్ ఉత్పత్తి సైతం నిలిచిపోయిందని నేటి వరకు మరమ్మత్తులు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరోసారి ఆలోచించి పూర్తిస్థాయిలో గ్రామంలో సర్వే నిర్వహించి నిజమైన వరద బాధితులకు సహాయం అందేలా చూడాలని వినతి పత్రంలో కోరారు.

షాపూర్ నగర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు అనుమతించాలి

- ఎమ్మెల్యేకు వినోద్ పత్రం అందజేసిన నేతలు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్)
కుత్బుల్ల పూర్ నియోజకవర్గంలోని నాలుగు డివిజన్లు గాజుల రామారం సర్కిల్ అనుసంధానం చేస్తున్న షాపూర్ నగర్ చౌరస్తా(ఉషోదయ సర్కిల్) లో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ పరమైన అన్ని అనుమతులు ఇప్పించి విగ్రహ ఏర్పాటుకు తోడ్పాటు అందించాలని బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్‌లో

ఘనంగా బతుకమ్మ వేడుకలు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్)

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ లో శ్రీ ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా బతకమ్మ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులందరూ సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొని బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా ఆటపాటలు నిర్వహించేలా విద్యార్థులను ప్రోత్సహించారు. తమ పాఠశాలలో అత్యంత ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిపించుటకు ఏర్పాట చేసినఈ సహకరించిన అధ్యాపక బృందాన్ని సొంటి రెడ్డి పున్నారెడ్డి అభినందించారు. ప్రతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ వాటిని ఆచరించేలా ప్రోత్సహించుటకు ఉపాధ్యాయులు సంసిద్ధులుగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

సుభాష్ నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా విజయ్ సాయి రెడ్డి ఎన్నిక

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్)

కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీలో నిర్వహించిన సంక్షేమ సంఘం ఎన్నికలలో ఎస్.విజయసాగర్ రెడ్డి వరుసగా మూడవసారి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు విజయసాయిరెడ్డిని అభినందనలతో చెప్పారు. మూడు పర్యాయాలు వరుసగా అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన విజయసాయిరెడ్డి కాలనీ సర్వతో ముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సాయిబాబా దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షునిగా బి.యాదగిరి యాదవ్, ప్రధాన కార్యదర్శి గా నందమ్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం కుత్బుల్లాపూర్ గ్రామంలోని, సిపిఆర్ కాలనీలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ను వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బోకేతో సత్కరించారు. ఈ సందర్భంగా కే ఎం ప్రతాప్ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులను, శ్రీ సాయిబాబా దేవాలయ కమిటీ సభ్యులందరినీ అభినందించారు. సంక్షేమ సంఘం వారికి, దేవాలయ కమిటీ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, కార్యవర్గ సభ్యులు వి. హరిబాబు, జి.ఎస్. రాజు,ఎస్ కే వి. రాజు, సుందరయ్య,శంకర్ చారి, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి

అల్వాల్, అక్టోబర్ 1 (నినాదం న్యూస్)

పరివరణ పరిరక్షణ లలో అందరూ భాగస్వాములు కావాలని కార్పొరేటర్ శాంత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్వచ్చత ఈ సేవలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఏఎమ్‌హెచ్‌ఓ రజిని 134 డివిజన్ పెంటా రెడ్డి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత ఈ సేవ లో భాగంగా పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణపై కాలనీ వాసులతో అవగాహన గావించారు. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ పాటుపడాలని సమిష్టిగా కృషి చేయాలని కార్పొరేటర్ అభ్యర్థిం చారు. ఇప్పటికే వాతావరణ కాలుష్యంలో భారతావని పడి ఉన్న సందర్భంగా పరిశుభ్రత ముఖ్య అవసరమని తెలియపరిచారు. కాలనీలో పర్యటించి నీటి లీకేజ్ సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ ప్రభాకర్, జవాన్ చిత్తారి ఎస్‌ఎఫ్‌ఎ బాల్రాజ్, వెంకటేష్ , స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, సతీష్, జావిద్ మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

SWATCHHATA SEVA 2024

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

మల్లాపూర్, అక్టోబర్ 01 (నినాదం న్యూస్):

స్వచ్చత హీ సేవా కార్యక్రమంలో భాగంగా కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడల్లో రాణించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ చందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మధుకర్, ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి వంశీధర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

భావితరాలకు బతుకమ్మ పండుగ గొప్పతనం చాటి చెప్పుదాం

- మానవ హక్కుల న్యాయవాద సంఘం
మహిళా కన్వీనర్ వడ్డేపల్లి దేవిక

బెల్లంపల్లి అక్టోబర్ 1 (నినాదం న్యూస్)

మన భావితరాలకు బతుకమ్మ పండుగ గొప్పతనం చాటి చెప్పుదామని మానవ హక్కుల న్యాయవాద సంఘం మహిళా కన్వీనర్ వడ్డేపల్లి దేవిక మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ ఆడబిడ్డల పండుగ అంటేనే బతుకమ్మ పండుగ అని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయని,తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆనాడు మహిళలు తమ గొంతుకను బతుకమ్మల సాక్షిగా ఎంతగానో వినిపించారు,బతుకమ్మ అంటేనే మన తెలంగాణ ఆడబిడ్డల గుండె చప్పుడని,ప్రకృతిలో ఉన్న తీరొక్కపువ్వుతో బతకమ్మ ఎన్నో పూజలు అందుకుంటుందని,ప్రతి స్త్రీనవ్వును ఆ తీరొక్క పువ్వులతో పోలుస్తుంటారు,ఒక స్రీ ఏ విధంగా తన గర్భం దాల్చి సంతానభివృద్ధికి తోడ్పడుతుందో పువ్వు కూడా విత్తనమై మరొక మొక్కకు ప్రాణం పోసి పచ్చదనాన్ని చాటి ప్రకృతిని వికసింపజేస్తుందని వివరించారు. తెలంగాణ ప్రాంతంలో భూస్వామ్య వ్యవస్థ విజృంభించిన కాలంలో స్త్రీల విషయంలో ఎన్నో కట్టుదిట్టమైన ఆంక్షలు ఎన్నో నిబంధనలు పెట్టేవారు,స్రీకి తన గొంతును ఎక్కడ వినిపించే సందర్భం కూడా ఉండేది కాదని,స్రీ ఆ మానసిక ఒత్తిడిని,క్షోభను వెళ్లగొట్టడానికి ఉండే ఒకే ఒక్క వేదిక బతుకమ్మ పండుగ అని తొమ్మిది రోజులు తొమ్మిది బతుకమ్మలు ఉండేవి మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ,2వరోజు అటుకుల బతుకమ్మ,3వరోజు ముద్దపప్పు బతకమ్మ,4వరోజు నానే బియ్యం బతుకమ్మ,5రోజు అట్ల బతుకమ్మ,6వరోజు అలిగిన బతుకమ్మ,7వరోజు వేపకాయల బతుకమ్మ,8వరోజు వెన్నముద్దల బతుకమ్మ,9వ రోజు చివరాఖరి రోజున సద్దుల బతుకమ్మ,ఇలా మన తెలంగాణ ఆడబిడ్డలు 9రోజులు బతుకమ్మ పండుగను ఆటపాటలతో వాడి వాడల్లో,బస్తీల్లో ఉన్న ఆడబిడ్డలందరు కలిసి ఒక దగ్గరకు చేరి కొత్త బట్టలతో సంస్కృతి,సంప్రదాయాలతో ఎంతో ఉల్లాసంగా,సంతోషంగా,ప్రేమానురాగాల మధ్య జరుపుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ ప్రకృతి పువ్వులతో ఆడుకునే బతుకమ్మ పండుగను సైన్స్ ప్రకారం చూస్తే తీరొక్క పూలన్ని ఒక దగ్గరకు చేర్చి దాని ద్వారా వచ్చే వాసన ద్వారా సర్వరోగాలు తీరిపోతాయని ఎంతో మంది శాస్త్రవేత్తలు తెలిపిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంతో సంతోషంగా జరుపుకునే ఈ పండుగను,ప్రపంచంలో ఉన్న దేశ,విదేశాలో ఉన్న ప్రజలు తెలంగాణలో జరుపుకునే బతుకమ్మ పండగ వైపే చూస్తున్నారని,కానీ అప్పుడున్న తరాలు తెలంగాణ ఉద్యమంలో తమ గొంతును వినిపించినా,తమ త్యాగాలను గుర్తు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని, కానీ ఇప్పుడున్న తరాలు బతుకమ్మ పండుగను ఆడుతుండడం చూస్తుంటే బాధపడకుండా అసలు ఉండలేమని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ సాధించుకున్నప్పటి నుండి ఇప్పటివరకు కొన్ని వందల పాటలు బతుకమ్మపై వచ్చాయి,కానీ ప్రస్తుతం డిజే నే ఆటైనా,పాటైనా ఆడబిడ్డలు బ్రతుకమ్మ ఆటలను పూర్తిగా డీజే పాటలమయం చేసింద్రంటే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని,పాటలతో డీజే మోతలు ఉంటే తప్ప స్టెప్పులు వేయలేని పరిస్థితి నెలకొందని,పెద్దవాళ్లు సైతం చిన్న పిల్లలకు చెప్పవలసింది పోయి వారికి వచ్చి రాని స్టెప్పులతో ఆటలాడుతున్నారని,ఇంకా చెప్పాలంటే బతుకమ్మ పాటలు సరిపోవట్లేదని ప్రవేట్,ఫోక్ సాంగ్స్ బతుకమ్మకు సంబంధంలేని పాటలతో బతుకమ్మ పండుగను ప్రక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు.ఇలాంటి సంస్కృతి ఆటపాటలు ఇలానే కొనసాగితే మన ముందు తరాలకు బతుకమ్మ పండుగ అంటే ఓ ఇదేనేమో అని పూర్తిస్థాయిలో వారి దృష్టిలోకి వెళ్ళిపోతుందని,దయచేసి మన తరం చేసే తప్పులకు భావితరాలకు శిక్ష పడకుండా మన పండగలను సంస్కృతిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.గతంలో జరుపుకున్న విధంగా బతుకమ్మ పండుగను చప్పట్లతో,ఉయ్యాల పాటలతో జరుపుకొని భావితరాలకు తెలియజేస్తు బంగారు బాటలు వేసి బతుకమ్మ పండుగను కాపాడుకుందామని ఆమె కోరారు.

బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేసి రైతులని పక్కదోవ పట్టిస్తున్నారు

కోరుట్ల, అక్టోబర్ 01(నినాదం న్యూస్): బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేసి రైతులని పక్కదోవ పట్టిస్తున్నారని కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి ఆరోపించారు. కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన ప్రతీ రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి, సీఎం రేవంత్‌రెడ్డికి దక్కింద న్నారు. సాంకేతిక కారణాల వలన రుణమాఫీ కాని 5 లక్షల రైతుల వివరాలు ప్రభుత్వం సేకరించి, నాలుగవ విడతలో భాగంగా త్వరలోనే వారికి ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని అన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేసి రైతులని పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రైతుల గురించి ఏనాడూ ఆలోచించని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డురంగా ఉందన్నారు, వరి వేస్తే ఉరే అన్న కెసిఆర్ మాటల్లోనే రైతుల మీద ఉన్న కపట ప్రేమ తెలిసిందన్నారు.రైతు నల్ల చట్టాలపై ధర్నా చేసిన రైతులను కార్లతో గుద్ది చంపిన ఘనత బీజేపీ పార్టీది అని అన్నారు. రైతును రాజుగా చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అందుకు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషి అభినంద నీయమని కొనియాడారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో పంటించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతు భరోసా పథకం విధి విధానాలు రూపొందించి త్వరలోనే అర్హులైన రైతుల ఖాతాలో నగదు జమచేస్తుందని అన్నారు. అర్హులైన వారందరికీ తెల్లరేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు, ఇల్లులేని వారందరికీ ఇందిరమ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, సభ్యులు దూద బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1 నినాదం న్యూస్: తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం 2024%-%25 విద్యా సంవత్సరానికి గానూ యస్.సి విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు కొరకు నూతన ప్రక్రియ మరియు మంజూరిలో నూతన మార్గదర్శకాలు పొందుపరచబడినవి. 2024-25 విద్యా సంవత్సరం నుండి అర్హులైన విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే 3 దశల్లో ఆ పక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.

అవి.

1) డెమో అతంటికేషన్
2) బయోమెట్రిక్ అతంటికేషన్
3) దరఖాస్తు నమోదు

1. డెమో అతంటికేషన్:-

ఆధార్ డెమో అతంటికేషన్ ప్రక్రియ కాకపోతే దరఖాస్తు ప్రక్రియ ఆగిపోతుంది. అందుకు యస్.యస్.సి. మెమో ప్రకారం ఆధార్ కార్డులో పేరును అప్డేట్ చేయించడానికి విద్యార్థినీ / విద్యార్థులు మీ సేవ (ఆధార్) కేంద్రానికి వెళ్లి సరిచేసుకోవాలి. ఒక వేళ విద్యార్థి ఆధార్ వివరములు %గాజ% వివరములతో సరి పోలితే కనుక డెమో అతంటికేషన్ విజయవంతం అయినట్లు సందేశం కనపడుతుంది.

2. బయో మెట్రిక్ అతంటికేషన్:-

డెమో అతంటికేషన్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం ఆధార్ బయో మెట్రిక్ /ఐ ఆర్ ఐ యస్ ని ధరఖాస్తుదారు మీ సేవ యందు వేలిముద్ర వేయాల్సి ఉంటుంది.

3. పూర్తి నమోదు:-

ఇక చివరి దశలో గతంలో మాదిరిగానే సంబంధిత సర్టిఫికెట్ లను అప్లోడ్ చేసి ఉపకారవేతన వివరములు పూర్తిగా నింపి దరఖాస్తును సమర్పించవలసి ఉంటుంది. ఈ ప్రక్రియ లో సంబంధిత వివరములతో పాటు విద్యార్థి ఆధార్ సీడింగ్ బ్యాంక్ అకౌంట్ నెంబరును ఫీడ్ చేయవలసి ఉంటుంది. ఒక వేళ ఆధార్ సీడ్ కాకపోతే వెంటనే బ్యాంక్ లో చేయించుకోవలెను. అయితే పై మూడు దశల్లో విద్యార్థి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి సదరు దరఖాస్తును తదుపరి ప్రక్రియ కోసం సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ కు సమర్పించవలసి ఉంటుంది.

ఈ ప్రక్రియ అంతా వెబ్సైట్ నందు ఉన్నది. కనుక వికారాబాద్ జిల్లాలోని సంబంధిత కళాశాల యాజమాన్యాలు %గాజ% విద్యార్థులకు తగు సూచనలు చేసి వారు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలను తీసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీ యన్. మల్లేశం గారు తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయం రూమ్ నెం. 10, వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ను సంప్రదించవలసినది గా కోరడమైనది.

డిఎస్సీ ఫలితాల్లో మెరిసిన పేదింటి కుసుమాలు

కొడంగల్ నినాదం న్యూస్ : మొన్న వెలువడిన డిఎస్సీ ఫలితాల్లో బొంరాస్ పేట్ మండలంలోని నాందార్ పూర్ గ్రామానికి చెందిన నలుగురు యువకులు సత్తా చాటారు. తట్టి పెద్ద వెంకటయ్య తెలుగు పండిట్ గా వికారాబాద్ జిల్లా లోనే రెండో ర్యాంకు సాధించగా, కుంబళ్ళ రాఘవేందర్ పదహారో ర్యాంకు సాధించారు.కుంబళ్ళ నరేష్ ముప్పై రెండో ర్యాంకు, ఎం.వేణుగోపాల్ నలభై తొమ్మిదో ర్యాంకు సాధించారు. ఒకే గ్రామం నుంచి నలుగురు యువకులు ఉపాధ్యాయులు గా సత్తాచాటడంతో గ్రామ ప్రజలు, తోటి యువకులు మిత్రులు వారిని అభినందిసున్నారు.ఈవిధంగా ఒకేసారి నలుగురు సత్తాచాటడంతో తమ గ్రామానికి గర్వకారణం అంటున్నారు గ్రామ ప్రజలు.కుంబళ్ళ నరేష్, కుంబళ్ళ రాఘవేందర్ లు ఇద్దరూ సొంత అన్నదమ్ములు. ఒకే కుటుంబంలో అన్నదమ్ము లిద్దరికీ ఒకే సారి ఉద్యోగాలకు ఎంపికవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కౌటాల జడ్పీఎస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

సిర్పూర్, అక్టోబర్ 01(నినాదం న్యూస్): సిర్పూర్ నియోజకవర్గం కౌటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ సింగ్ అధ్యక్షతన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. అన్ని రకాల పూలతో బతుకమ్మ లను పేర్చి పాటలతో,నృత్యాలతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా సందడి చూశారు. అందంగా పేర్చిన బతుకమ్మల లో మొదటి బహుమతి రావుల స్వాతి, రావుల శ్వేత టీం దక్కించుకోగా, ద్వితీయ బహుమతి విర్దండి మహేశ్వరి, చౌదరి వైష్ణవి టీం దక్కించుకున్నారు. మొత్తం 18 టీమ్స్ పాల్గొన్నాయి. అందరికీ ప్రోత్సాహక బహుమతులు పద్మశాలి సంఘం కౌటాల మహిళా అధ్యక్షురాలు మార్త చంద్రకళ స్పాన్సర్ చేశారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన వ్యవసాయ విస్తరణ అధికారులు

కొల్చారం అక్టోబర్ 1 (నినాదం న్యూస్): మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లోని రైతు వేదికలో కొల్చారం మండల ఏఈవోలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. డిజిటల్ క్రాప్ సర్వే విధానం లో ఉన్న సమస్యల గురించి గత వారం రోజులుగా తెలియ చేసిన సమస్యలను రాష్ట్ర ఉన్నత అధికారులు పరిష్కరించక పోవడం వలన మరియు జిల్లా లో పని చేస్తున్న 76 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను 27,28,30 తేది ల్లో మా విధులు మేము సక్రమంగా నిర్వహించిన కూడా రాష్ట్ర ఉన్నత అధికారులు మమల్ని కేవలం ఈ ఇన్స్టాల్ చేయందుకు మొత్తం మేము విధుల కి హాజరు కానట్టు గా పరిగణించిన సందర్భంగా ఈ రోజు రాష్ట్ర జేఏసీ (వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం) పిలుపు మేరకు అన్ని జిల్లాల్లో ప్రతి మండల కేంద్రం ఉన్న రైతు వేదికల్లో జరిగే విడియో కాన్ఫరెన్స్ లో ప్రతి కూడా నల్ల బ్యాడ్జిలతో హాజరు అయ్యి నిరసన తెలియ చేయడం జరిగింది..ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నత అధికారులు స్పందించి డిజిటల్ క్రాప్ సర్వే లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ఆధారంగా ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధంగా తెలంగాణ రాష్టం లో కుడ ఈ విధానాన్ని అమలు చేయుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా గా మెదక్ వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ తరపున కోరుతున్నాం.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు వినిత భవాని,రోజా ,అనితా ,దివ్య శ్రీ , రాజశేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎస్.ఆర్.కే స్కూల్లో బతుకమ్మ వేడుకలు

భీమదేవరపల్లి అక్టోబర్ 01 (నినాదం న్యూస్): దసరా సెలవులు బుధవారం నుంచి ప్రారంభం కానుండడంతో మంగళవారం మండలంలోని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఎస్.ఆర్.కే స్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింపజేశారు. విద్యార్థులు రంగురంగుల దుస్తులతో ఆకట్టుకున్నారు. మహిళ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థినిలు బతుకమ్మ ఆడారు. స్కూల్లో స్పీకర్ల సహాయంతో బతుకమ్మ పాటలు పెట్టుకొని ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, పండుగలు మతసామరస్యానికి, ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. పంచభూతాలలో ప్రకృతిని కాపాడి, దైవంగా భావించే పండుగలలో బతుకమ్మ పండుగ ప్రముఖమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కవిత, ఉమామహేశ్వరి, శృతి, ఎం. అశ్విని, భీమేశ్వరి, జి. అశ్విని, అస్మా, అభిలాష్, రామకృష్ణ, శోభ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఎ అధ్యక్షుడు డా. అనమల్ల నరేష్‌కు ఘన సన్మానం

కరీంనగర్, అక్టోబర్ 1(నినాదం న్యూస్): లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి కరీంనరగ్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ మత్తు వైద్య నిపుణులు డా అనమల్ల నరేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, వైద్యవృత్తి పరమ పవిత్రమైందని, నిరుపేదలకు ఉచితంగా లేదా చవకగా చికిత్సలు చేయడం, ఐఎంఎ వేదికగా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ లాంటి సమాజహిత కార్యక్రమాల ద్వారా వైద్యులు పేదల హృదయాలను గెలుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డా అనమల్ల నరేష్ మాట్లాడుతూ ఐఎంఎ ద్వారా గ్రామీణ తెలంగాణలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూనే వైద్యులకు అవసరమైన ఆధునిక వైద్య విధానాలను అందించే కార్యశాలలను కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో లీడ్ ఇండియా బాధ్యులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, ఇనుగుర్తి రమేష్, వడకాపురం జగదీశ్వరా చారి, మేకల అరవింద్? రావు, ఎం మహేందర్, రోహన్ ఆసుపత్రి పిఆర్ఓ రమేష్ తదితరులు డా: నరేష్, డా శ్రీదేవి దంపతులను శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.

నేతాజీ పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

కొడంగల్ నినాదం న్యూస్ : కొడంగల్ పట్టణంలోని శ్రీనేతాజి విద్యాభవన్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల లోని విద్యార్థులు ఉపాధ్యాయులు రంగురంగుల పూల తో బతుకమ్మ ను పేర్చి, డిజె పాటలతో కోలాటం ఆడుతూ, నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా బతుకమ్మ ఉత్సవాలు జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి విద్యార్థుల ను ఉపాధ్యాయులను అభినందించారు.

షీ టీమ్స్‌తో మహిళలకు, బాలికలకు, విద్యార్థినులకు, భరోసా

"షీ" టీమ్
SHE TEAM MEDAK DISTRICT
అవగాహన సదస్సు
మెదక్ జిల్లా పోలీస్
Safety for Her Ensured

-ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి

-మొబైల్ నందు కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలి.

-షీటీమ్ కంప్లైంట్ కోడ్
https://qr.tspolice.gov.in

-మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి.

-ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

-జిల్లా ఎస్.పి శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

మెదక్ ప్రతినిధి అక్టోబర్ 1 (నినాదం న్యూస్): మెదక్ షీటీమ్స్ సెప్టెంబర్ నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజర్స్ పట్టుకొని 01 %ఖీ×=% కేసులు 01 ఈ పెట్టి కేసు నమోదు చేయడం జరిగినది. రెడ్ హ్యాండ్ గా తూప్రాన్ సబ్ డివిజన్ లో 9 మందిని, మెదక్ సబ్ డివిజన్ లో 12 మంది మొత్తం 21 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.హాట్స్పాట్ 115, షీ టీమ్స్ బృందాలు 147 సార్లు హాట్స్పాట్ సందర్శించి 11 అవగాహన కార్యాక్రమాలు నిర్వహించడం జరిగింది మెదక్ జిల్లాలో మెదక్, తూప్రాన్ డివిజన్ల వారీగా షీ టీమ్స్ మెదక్ జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్, డ్రగ్స్ మత్తు పదార్థాల అనర్ధాలపై అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ?మెదక్ డివిజన్ షీ టీమ్స్ (58) హాట్స్పాట్, (72) సార్లు సందర్శించడం జరిగింది మరియు ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ?తూప్రాన్ డివిజన్ షీ టీమ్స్ (57) హాట్స్పాట్, (75) సార్లు సందర్శించడం జరిగింది, మరియు ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భగా జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ... షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీటీమ్ కంప్లైంట్ %ు=% కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో బస్ లలో, బస్ స్టాండ్ లలో, సినిమా హల్ లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు %ు=% కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న %ు=% కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా %ష్ట్రజూం://నతీ.ంజూశీశ్రీఱఛవ.స్త్రశీఙ.ఱఅ% అనే లింక్ వస్తుంది దీనిని క్లిక్ చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి %ంబఎఎఱ% చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్టువేర్ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆలొకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్ కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963, 6303923823 పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 , లకు ఫోన్ చేసినచో మరియు (షీ టీమ్ మెదక్ జిల్లా ఫేస్ బుక్, మెయిల్ sheteammedak district@ gmail.com, (ట్విట్టర్,@Msheteam) పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని మరియు ఫోన్ చేసిన వారి నెంబరు పేర్లు గోప్యంగా ఉంచుతామని మహిళలు మరియు బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్లల్లో తిరుగుతున్నారని అలాగే చదువుకునే విద్యార్థినిలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహము చేస్తున్నట్లుగానే తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని మరియు యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ యూనిట్ను మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా ఎస్.పి శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారి పర్యవేక్షణలో తూప్రాన్ డి.ఎస్.పి శ్రీ.వెంకట్ రెడ్డి మరియు మెదక్ డి.ఎస్.పి శ్రీ.ప్రసన్న కుమార్ గారి ఆద్వర్యంలో షీటీమ్స్ బృందాలు పని చేయడం జరుగుతుంది. షీటీమ్ సిబ్బంది శ్రీమతి లక్ష్మి %ూూ×% గారు, శ్రీమతి రుక్సానా %ూూ×% గారు , కానిస్టేబుళ్లు ప్రమీల , విజయ్, స్వరూప,శ్రీనివాస్ లు వారి వారి డివిజన్ల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుంది.

గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

బీర్ పూర్, అక్టోబర్ 1 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు అండగా ఉంటుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం బీర్పూర్ మండల కేంద్రంలో ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ మృతిచెందిన కార్మికులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మండల కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా గల్ఫ్ కార్మికులను బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఓటుబ్యాంకుగా వాడుకుందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించేలాజీవో విడుదల చేసిందన్నారు. ఉత్తర తెలంగాణలో ఎక్కువ మంది ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లడమే మార్గమని, గతంలో బొంబాయికి వలసలు ఉండేవని, ఇప్పుడు యువత గల్ఫ్ దేశాలకు వలసవెళ్తున్నారని, గల్ఫ్ కార్మికులతో దేశానికి, రాష్ట్రానికి విదేశీ మారకద్రవ్యం సమకూరుతుందని, వారిని గత పదేళ్ల ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొందని, గల్ఫ్ కార్మికుల కుటుంబాల్లో భరోసా కల్పించే విధంగా గల్ఫ్ మృతి చెందినవారి కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సాయం, వారి పిల్లలకు గురుకు లాల్లో ప్రవేశాల్లో ప్రత్యేక ప్రాధాన్యత, రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కేటా యింపుల్లో ప్రాధాన్యత ఇస్తామని ప్రభు త్వం ప్రకటించడం హర్షణీయమన్నారు. మాజీ ఎంపిపి మపర్తి రమేష్, మాజీ వైస్ఎంపిపి బల్మూరి లక్ష్మణ్ రావు, పిఏసిఎస్ చైర్మన్ నవీన్ రావు, నాయకులు చేర్పూరి సుభాష్ యాదవ్, జితేందర్, ఆడెపు మల్లీశ్వరీ తిరుపతి, రంగు లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురికి జైలు శిక్ష!

ఆసిఫాబాద్ అక్టోబర్ 01(నినాదం న్యూస్): ఒక అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని నెపంతో వ్యక్తిని హత్య చేయబోయిన కేసులో ముగ్గురు వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 1000 రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ అసిఫాబాద్ జిల్లా అసిస్టెంట్ సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గారు తీర్పునిచ్చారు. కౌటాల సిఐ ఎం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం..కౌటాల మండలంలోని గుండాయి పేట గ్రామానికి చెందిన ఎలుమూలె సాయిరాం అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఒక అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని గుండాయి పేట గ్రామానికి చెందిన నాగపురి శంకర్, నాగపురి పంకజ్, నాగపురి సందీప్ అను ముగ్గురు వ్యక్తులు సాయిరాంని కొట్టి ఒక బావిలో పడేయడం జరిగింది. సాయిరాం ఈత రావడంతో బ్రతికి వచ్చి వాళ్ళ ఇంట్లో వాళ్లకు విషయం చెప్పడంతో సాయిరాం తండ్రి ఎల్ములే గణపతి అనే వ్యక్తి తేది: 08.08.2023 న సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయడంతో కౌటాల ఎస్సై మధుకర్ కేసు నమోదుచేసి, పిపి ప్రసాద్ కోర్టులో సాక్షులను హాజరుపరచగా గౌరవ జడ్జ్ గారు విచారణ జరిపి నేరం రుజువు కావడంతో సదరు వ్యక్తులపై అత్యాయత్నం కేసు కింద మూడు సంవత్సరాల జైలు శిక్ష , వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగింది. కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషిచేసిన ప్రస్తుత కౌటాల సిఐ ఎం రమేష్, కౌటాల ఎస్సై మధుకర్ మరియు కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అభినందించారు..

అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన బైక్

- ఒకరి మృతి

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవి కమలాపూర్ క్రాస్ వద్ద మంగళవారం బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టిన సంఘటనలో మహాముత్తారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన ఐరెడ్డి సుమన్ రెడ్డి (35) అనే వ్యక్తి మృతి చెందాడు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమన్ రెడ్డి చింతలపల్లి నుంచి భూపాలపల్లికి కొత్త బట్టలు తీసుకుని తిరిగి ఇంటికి వస్తుండగా బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములను గుర్తించి వాటి పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కృషి చేస్తుంది

కరీంనగర్, అక్టోబర్ 01: తెలంగాణ రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముస్లిం మైనారి టీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభు త్వం విశేషంగా కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవా రం హైదరాబాద్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో.. కరీంనగర్ ముస్లిం జేఏసీ నేతలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో నెల కొన్న పెండింగ్ లో ఉన్న మైనారిటీ సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పా రు. చింతకుంట లో నిర్మిస్తున్న మైనారిటీ కమ్యూనిటీ హాల్ పూర్తిస్థాయి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని, మైనారిటీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని, అంజుమనే తరఖీ ఉర్దూ, అంజుమనే ఇస్లామియా కాంప్లెక్స్, మదీనా కాంప్లెక్స్, అబ్దుల్ వహాబ్ ట్రస్ట్ బిల్డింగ్ లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపా లని, కరీంనగర్ జిల్లాలో అన్యాక్రాంత మైన వక్ఫ్ బోర్డు భూములను, ఈద్గా, ఖబ్రస్థాన్ భూములను గుర్తించి, రెవెన్యూ, వక్ఫ్ బోర్డు అధికారుల సమిష్టిగా వాటిని ప్రభుత్వపరంగా పరిరక్షించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని, పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని ముస్లిం జేఏసీ నేతలు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, జేఏసీ నేతల విజ్ఞప్తి మేరకు సచివాలయంలో మైనారిటీ సంక్షే మ శాఖ ఉన్నత అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి వీటన్నిం టినీ పరితగతిన పరిష్కారం చేయాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.